క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తంగళ్లపల్లి: 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా మంగళవారం మండలంలోని సారంపల్లి, బద్దెనపల్లి, పద్మనగర్, ఇందిరమ్మ కాలనీ గ్రామాల పరిధిలో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈఈ మధుకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం



ఎల్లారెడ్డిపేట: మండలంలోని అల్మాస్‌పూర్‌లో రూ.10లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేరా బేగం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేడ్కర్ జయంతి నాడు కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ నివేదికను తీసుకురావడం, భూభారతిని సైతం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, గంట చిన్నలక్ష్మి, మిండే శ్రీనివాస్, నంది కిషన్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాటక ప్రదర్శన



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కోనరావుపేట: మండలంలోని కనగర్తిలో శ్రీ వేణుగోపాలస్వామి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిడతల బాలనాగమ్మ నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ అనుపాటి బాపురెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి ప్రారంభించారు. బాలనాగమ్మ ఇతివృత్తంతో చేసిన ఈ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో కాసర్ల మల్లారెడ్డి, బెంద్రం శ్రీనివాస్‌రెడ్డి, పోగుల రవీందర్‌రెడ్డి, కళాకారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన యూత్ కాంగ్రెస్ నాయకులు



తంగళ్లపల్లిలో మొక్కలు నాటుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు సోమవారం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బైరి వేణు, గంగా అభిలాష్ రెడ్డి, పయ్యావుల వినయ్, రంగు దినేష్, కొంపల్లి శ్యామ్,కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మృతి



లక్ష్మారెడ్డి (ఫైల్)

కోనరావుపేట: సింగిల్‌విండో మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేతిరెడ్డి లక్ష్మారెడ్డి (57) సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. కొండాపూర్‌కు చెందిన లక్ష్మారెడ్డికి ఇంట్లో గుండెనొప్పి రావడంతో మృతిచెందాడు. మృతుడికి భార్య మంజుల, కుమారుడు భాగ్యరెడ్డి, కూతురు కీర్తన ఉన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య,డాక్టర్ ఆనందరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్‌పాషా, మాజీ జెడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్, కమ్యూనిస్ట్ నాయకులు బడే స్వామిదాస్, ఎగమంటి ఎల్లారెడ్డి, అన్ని పార్టీల నాయకులు, తదితరులు పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ఘనంగా రుద్రాభిషేకం



ముస్తాబాద్: మండల కేంద్రంలోని శ్రీశివకేశవుల ఆలయంలో సోమవారం సందర్భంగా రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోలీసుల అదుపులో యువకులు

వేములవాడ: పట్టణ బైపాస్‌రోడ్డులోని మహాలింగేశ్వర ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన హత్యకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంపై పోలీసులు సోమవారం సీరియస్‌గా తీసుకున్నారు. పలువురు యువకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.



సిరిసిల్ల క్రైం : 17వ పోలీస్ బెటాలియన్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న పోలీసులు



సిరిసిల్ల కల్చరల్ : బార్ అసోసియేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న న్యాయవాదులు



సిరిసిల్ల : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన బీఆర్ఎస్ నాయకులు

అంబేడ్కర్‌కు ఘన నివాళి

డా. బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాకేంద్రం, పట్టణాలు, మండలకేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీలు, గ్రామాల్లో, యువజన సంఘాల కార్యాలయంలో నాయకులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం అంబేడ్కర్ సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పలు పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, అంబేడ్కర్ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



కోనరావుపేటలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు



వేములవాడ రూరల్ : వట్టెంలలో..



ఎల్లారెడ్డిపేటలో తోట ఆగయ్య



చందుర్తి : అంబేడ్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



తంగళ్లపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు



రుద్రంగిలో అధికారులు, నాయకులు



ముస్తాబాద్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు, అధికారులు



వేములవాడఅర్బన్: చింతాల్‌ఠాణాలో నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



ఇల్లంతకుంట : వెల్జీపూర్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన నాయకులు



వీర్నపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



గంభీరావుపేట: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



బోయినపల్లిలో పూలమాల వేస్తున్న ఏఎంసీ చైర్మన్ ఎల్లేశ్‌యాదవ్, తదితరులు



చందుర్తిలో ...



కోనరావుపేటలో బైక్ ర్యాలీ ..

రైతులు ఆందోళన చెందొద్దు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



రామారావుపల్లెలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విప్ ఆది శ్రీనివాస్, నాయకులు

చందుర్తి: రైతులు ఆందోళన చెందవద్దని, పండించిన ధాన్యాన్ని చివరి గింజవరకు కొనుగోలు చేస్తామని, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రామారావుపల్లెలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతుల ధాన్యానికి మద్దతు ధర చెల్లిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో 50శాతం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించినట్లు తెలిపారు. నాణ్యమైన ఎరువుల, విత్తనాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ననుగుల సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, నాయకులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

వేములవాడ/వేములవాడఅర్బన్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటాలని, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. పట్టణంలోని సుబాష్‌నగర్‌లో పలు వార్డులకు చెందిన పార్టీ కార్యాలయాన్ని సోమవారం పట్టణాధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్‌తో ప్రారంభించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేశ్, పట్టణ ఉపాధ్యక్షులు, పట్టణ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతులు ప్రదానం



కప్‌తో క్రికెట్ క్రీడాకారులు

బోయినపల్లి: మండలంలోని మల్లాపూర్‌లో నెల రోజులుగా ప్యాక్స్ చైర్మన్ వేసిరెడ్డి దుర్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో విజేతగా విలాసాగర్ జట్టు నిలిచింది. సోమవారం మల్లాపూర్, విలాసాగర్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విలాసాగర్ ప్రథమ, మల్లాపూర్ ద్వితీయ స్థానం సాధించింది. టోర్నీలో 16 జట్లు పాల్గొన్నాయి. విజేతలకు జిల్లా ముజన సంఘాల నాయకులు బోనాల శ్రీకాంత్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రమేశ్, ఐల మహేశ్ కృష్ణ, రామకృష్ణ, ఆడెపు ద్వితీయచంద్, వేసిరెడ్డి కార్తీక్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి ఇసాక్, గొర్రె కిషన్, ఆకుల మధు, పీఈటీ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



ఇల్లంతకుంట: మండలంలోని వంతడుపుల వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ స్తంభం వంగిపోయి ప్రమాదకరంగా ఉంది. గ్రామానికి చెందిన కట్ట వామన్ రెడ్డి వ్యవసాయ పొలాల వద్ద ఈ స్తంభం ఉంది. బలమైన ఈదురుగాలులు వీచినట్లయితే విద్యుత్ స్తంభం పడిపోయి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వెంటనే అధికారులు విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

రూ. లక్ష చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న పీఆర్టీయూ నాయకులు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: పట్టణంలోని కుసుమ రామయ్య జెడ్పీ హైస్కూల్ సిరిసిల్లలో ఔట్‌సోర్సింగ్‌లో ఒకేషనల్ టీచర్‌గా పనిచేస్తున్న బందారపు నవీన్‌కుమార్ కొన్ని రోజుల క్రితం మృతిచెందగా బాధిత కుటుంబానికి పీఆర్టీయూ నాయకులు రూ. లక్ష చెక్కును సోమవారం అందించారు. మాజీ అసోసియేట్ అధ్యక్షుడు వంగా మహేందర్ రెడ్డి చేతులమీదుగా చెక్కును అందజేశారు. ఇక్కడ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్, ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు బూక్య హజూ నాయక్, పీఆర్టీయూ మండల ప్రధానకార్యదర్శి బూర్ల సత్యనారాయణ, వొకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, కోశాధికారి నవీన్ తదితరులున్నారు.

ముగ్గురికి తీవ్రగాయాలు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అనుపురం గ్రామ శివారులోని కరీంనగర్– సిరిసిల్ల రహదారిలో బైక్‌ను కారు ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివారల ప్రకారం... ఖాజీపూర్ గ్రామానికి చెందిన వెంకటేశ్, రజిత, అభిరామ్ ముగ్గురు రాజన్న దర్శనం అనంతరం ఆదివారం అర్ధరాత్రి తమ స్వగ్రామానికి బయలుదేరి వెళ్తుండగా అనుపురం శివారులో రోడ్డు పక్కన కాలకృత్యాలు తీర్చుకునేందుకు బైక్‌ను ఆపారు. కరీంనగర్ నుంచి వేములవాడ వైపు వెళ్తున్న కారు అతివేగంతో ఢీకొనడంతో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి.స్థానికులు చికిత్స నిమిత్తం వారిని 108లో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు చేరుకొని కారులో ఉన్న వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

‘భూ భారతి’తో అక్రమాలకు చెక్



బోయినపల్లి: కొదురుపాకలో వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న అధికారులు, నాయకులు



ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్‌లో..

ముస్తాబాద్: గత పాలకులు చేసిన అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి తీసుకువచ్చిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని బందనకల్ రైతువేదికలో భూ భారతి ప్రారంభోత్సవ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ ధరణి పేరుతో అనేక అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఏవో దుర్గారాజు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి, రాజు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో భూ భారతి ప్రారంభం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం , వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పాలకవర్గం సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక రైతువేదిక భవనంలో భూ భారతి ప్రారంభోత్సవం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని మండల అధికారులు, నాయకులు, రైతులు వీక్షించారు. మండల వ్యవసాయ అధికారి కే. ప్రణీత, తహసీల్దార్ కాలె నారాయణరెడ్డి, నాయకులు పులి లక్ష్మిపతి, ఏనుగుల కనుకయ్య, సంబ లక్ష్మీరాజం, వీసీ నిమ్మ వినోద్‌రెడ్డి, జిల్లా, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొడగాని వెంకటేశ్, ఉన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలోని రైతువేదికలో ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల సాగు, వేసవిలో కూరగాయల సాగు, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, పంట వ్యర్థాల కాల్చడంతో జరిగే నష్టాలు, తదితర వాటిపై శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిని జయ ఆధ్వర్యంలో భూభారతి ప్రారంభం, సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని రైతులు, మార్కెట్ కమిటీ పాలకవర్గం నాయకులు వీక్షించారు. సెస్ డైరెక్టర్ మల్లేశం, ఏపీఎం నర్సయ్య, ఏఎంసీ డైరెక్టర్ మదన్ లాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు దినకర్, సంతోష్, హన్మాండ్లు, ఏఈవోలు రమణ రావు, దీపిక పాల్గొన్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలోని రైతువేదిక లో జరిగిన భూ భారతి ప్రారంభం, వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వీక్షించారు. రుద్రంగి ఎస్సై అశోక్, ఏఎంసీ చైర్మన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నేడు వాటర్ షెడ్ యాత్ర

ఎల్లారెడ్డిపేట: దేవునిగుట్టతండా బాకూర్‌పల్లితండా గ్రామాల్లో మంగళవారం వాటర్ షెడ్ యాత్ర నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సత్తయ్య సోమవారం తెలిపారు. కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



ఇల్లంతకుంట: మండలంలోని తాళ్లపల్లిలో రూ.5లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను సోమవారం బీజేపీ నాయకులు ప్రారంభించారు. బీజేపీ నాయకులు బత్తిని స్వామిగౌడ్, కొత్త శ్రీనివాసరెడ్డి, తిప్పరపు శ్రావణ్, గుంటి మహేశ్, వజ్జపల్లి శ్రీకాంత్, చక్రాల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.